epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

SAMAYAM

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 62 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 14 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |





హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది.

# మెస్సీ మ్యాచ్ జోష్!

## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

- మెస్సీతో కలిసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్
- అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం
- మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సీఎం
- మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్
- స్టేడియంలో ప్రియాంక కూతురు, కొడుకు
- మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి





**హైదరాబాద్, డిసెంబర్ 13:** ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీ ఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండి యా టూర్ 2025లో భాగంగా శని వారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చా రు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమా నంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు

మిగతా 2 లో

# నేడు రెండో విడత పంచాయతీ పోరు

- 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
- దాదాపు 28,278 మంది పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్, డిసెంబర్ 13:** తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

మిగతా 2 లో




## ఐదుగురు కొత్త ఐఏఎస్‌ల కేటాయింపు

2024 బ్యాచ్ అధికారుల జాబితా విడుదల

03



02

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

### ఏపీపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

ఏపీ చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కో రింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీ టి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు.



05

చంద్రబాబుకు

## భారీ ఊరట

ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఏసీబీ కోర్టు

కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై


## వైసీపీ నిరసన



- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై డీజీపీకి లేఖ
- సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

**అమరావతి :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తన ఉద్యమాన్ని ఉద్ధృతం చేసింది. ఇందులో భాగంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ'

మిగతా 5 లో



హిట్ అండ్ రన్ కేసులో

04

## బెయిల్ నిరాకరణ

ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే: సుప్రీం

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

- సమస్యలు పక్కన పెట్టి ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
- బండి పీఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం

03



## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?



- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
- సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

03



## ఓటు వేసేందుకు వెళ్తూ..

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

జనగామ జిల్లాలో ఇద్దరు యువకులు మృతి

02

## విద్యతో పాటు విలువలు ముఖ్యం

- నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే
- మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్
- పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రిగా హామీ
- కలిసికట్టుగా పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపు



**అమరావతి :** విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య

మిగతా 5 లో

# నేడు రెండో విడత పంచాయతీ పోరు

మొదటి పేజీ తరువాయి

మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.



# మెస్సీ మ్యాచ్ జోష్!

మొదటి పేజీ తరువాయి

చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.








# మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

## యువతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్



**కోల్‌కతా, డిసెంబర్ 13:** భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తోన్న రోజు రానే వచ్చింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి ఇండియాలో అడుగుపెట్టాడు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' పేరుతో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా.. మెస్సి కోల్‌కతా చేరుకున్నాడు. కోల్‌కతా అంతా ఇప్పుడు అంతా మెస్సి జపమే చేస్తోంది. 2011 తర్వాత ఈ స్టార్ ఆటగాడు ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో అభిమానులంతా భారీ ఎత్తున ఇప్పటికే స్టేడియానికి చేరుకున్నారు. ఇందులో ఓ లేడీ ఫ్యాన్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత శుక్రవారమే నాకు పెళ్లి అయింది. మెస్సి ఇక్కడికి వస్తున్నాడని తెలిసి.. పట్టరాని సంతోషంలో మునిగిపోయాం. ఈరోజు మా హనీమూన్ షెడ్యూల్ ఉంది. కానీ మెస్సిని చూడటం కోసం మా హనీమూన్ రద్దు చేసుకున్నాం. నేను, నా భర్త మెస్సిని చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ఇక్కడికి వచ్చి దాదాపు రెండు గంటలైంది. మరికొద్ది సేపట్లో మెస్సిని చూడబోతున్నాం. ఇది జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అవకాశం. హనీమూన్‌కి ఎప్పుడైనా వెళ్లొచ్చు.. అందుకే మెస్సిని చూసే అవకాశాన్ని చేజార్చుకోవాలని అనుకోలేదు' అని ఓ మహిళ మెస్సిపై తన అభిమానాన్ని వివరించింది. చాలా మంది అభిమానులు మెస్సిన చూడటం కోసం ఎంతో ఆసక్తిగా, ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరు తమ అభిమానాన్ని ఒక్కో రకంగా వెల్లడిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

## ఏపీపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబర్ 13:** ఏపీ చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ



రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.



# ఓటు వేసేందుకు వెళ్తూ..

## మెదక్ జిల్లాలో బైకును ఢీకొన్న వాహనం

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

## జనగామ జిల్లాలో ఇద్దరు యువకులు మృతి

**మెదక్/జనగామ, డిసెంబర్ 13:** జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళ్తున్న బైక్‌ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. గతంలో కూడా పెద్దశంకరంపేటలో రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### జనగామ జిల్లాలో ఇద్దరు యువకులు



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ దగ్గర జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మ ృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మ ృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పోలీసులు. మృతులను హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ (27), బుర్ర నవీన్ (27)గా గుర్తించారు పోలీసులు. పంచాయతీ ఎన్నికల్లో ఓటేసేందుకు సొంత గ్రామానికి వెళ్తుండగా ఈ దురటన జరిగింది. నవీన్, కల్యాణ్ మ ృతితో నందనం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. చేతికి అందొచ్చిన కొడుకులు చనిపోవడంతో మ ృతుల తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు.

# చాంద్రాయణగుట్టలో దారుణం

## బాలుడిని హత్య చేసిన సవతి తండ్రి

**హైదరాబాద్, డిసెంబర్ 13:** హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

# వసూళ్లు మానుకోండి

## ట్రాన్స్‌జెండర్లకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్, డిసెంబర్ 13:** ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయనిరు..అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

# బీజేపీకి అంత సీన్ లేదు

**సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీకన్నా ఇండిపెండెంట్‌లే ఎక్కువ**

**జూబ్లీహిల్స్‌లో అయితే డిపాజిట్ రాలేదు**

**మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్,డిసెంబర్13:** రాష్ట్రంలో బీజేపీకి అంత సీన్ లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రధానమంత్రే ఇటీవల వారిని మందలించారని అన్నారు. ఇక.. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ కంటే ఇండిపెండెంట్ అభ్యర్థులే ఎక్కువ చోట్ల విజయం సాధిస్తున్నారని కాంగ్రెస్ నేత విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిందన్నారు. బిసి రిజర్వేషన్లపై మాట్లాడుతూ... బీజేపీ ఎంపీలంతా తమను తీసుకెళ్లాలని, న్యాయం చేయాలని కోరారు. విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తమను ప్రధానమంత్రి దగ్గరకు తీసుకెళ్తే అంతా కలిసి వస్తామని ఈ సందర్భంగా హనుమంత రావు అన్నారు. తాను గతంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి జనగణనలో కులగణన చేయాలని కోరినట్టు ఆయన తెలిపారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖనూ ఏర్పాటుచేయాలని అభ్యర్థించినట్టు కూడా హనుమంత రావు చెప్పారు. ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బీసీల సమస్యలు తెలుసుకున్నారన్నారు. 'జనగణనలో కులాల వారిగా లెక్కలు తెలుస్తామని రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. బాపూజీ రోజ్ గార్ యోజనను ప్రధాని మోదీ.. మన్‌రేగా అని పేరు మార్చారు. వెనుకబడిన కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అప్పుడు ఓబీసీలం ఏమీ మాట్లాడలేదు. జనగణన కోసం ప్రభుత్వం రూ.11,700 కోట్లు కేటాయించింది. జనాభాలో 56 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఉన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఓబీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఓబీసీలలో ఎంతో మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. వారెందుకు మాట్లాడ్డం లేదు? తెలంగాణ బీజేపీ నేతలు గెలిచి కూడా ఏమీ చేయడంలేదని మోదీ ఇటీవల అన్నారు. 9వ షెడ్యూల్‌లో అయినా ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచాలి' అని హనుమంత రావు చెప్పారు.

# తెలంగాణకు ఐదుగురు కొత్త ఐఏఎస్‌ల కేటాయింపు

**కేంద్ర ప్రభుత్వం 2024 బ్యాచ్ అధికారుల జాబితా విడుదల**




**హైదరాబాద్, డిసెంబర్ 13:** కేంద్ర ప్రభుత్వం తాజాగా 2024 బ్యాచ్‌కు ఎంపికైన 179 మంది ఐఏఎస్ అధికారులకు రాష్ట్రాల కేటాయింపులు చేసింది. ఇందులో భాగంగా, తెలంగాణ రాష్ట్రానికి ఐదుగురు ఐఏఎస్ అధికారులను కేటాయించింది. తెలంగాణకు కేటాయించిన ఈ ఐదుగురిలో ఇద్దరు తెలంగాణకు చెందినవారు కాగా, ఒకరు ఆంధ్రప్రదేశ్, మిగిలినవారు కర్ణాటక, బిహార్ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. రాష్ట్రానికి కేటాయించిన వారిలో ఎట్టబోయిన సాయిశివాని, పోతురాజు హరిప్రసాద్ (తెలంగాణ), పి. సురేశ్ (ఆంధ్రప్రదేశ్), సచిన్ బసవరాజ్ గుట్టూర్ (కర్ణాటక), పారస్‌కుమార్ (బిహార్)లు ఉన్నారు. అలాగే, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరికొందరు అధికారులు ఇతర రాష్ట్రాలకు కేటాయించబడ్డారు. రావుల జయసింహారెడ్డిని పశ్చిమ బెంగాల్‌కు, కె. ఆదిత్యశర్మ, చింతకింది శ్రవన్‌కుమార్‌రెడ్డిలను ఆంధ్రప్రదేశ్‌కు, సాయిచైతన్య జాదవ్‌ను తమిళనాడుకు, వడ్త్యావత్ యశ్వంత్ నాయక్‌ను ఛత్తీస్‌గఢ్‌కు కేటాయించారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ రాసింది.

# పోగుబంధంతో ఫోన్ బంధం

**క్యూఆర్ కోడ్ సిరిసిల్ల నేతన్న శాలువా.. ఆవిష్కరించిన కేటీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 13:** సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం మరోసారి ప్రపంచానికి తెలిసింది. సాంకేతికతను, మగ్గాన్ని జోడించి సిరిసిల్లకు చెందిన ప్రముఖ నేతన్న నల్ల విజయ్ కుమార్ రూపొందించిన 'క్యూఆర్ కోడ్' (%ు= జశీసవ%) శాలువాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు తన నంది నగర్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ప్రతిభను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.

**శాలువా ప్రత్యేకతలు**

"పోగు బంధంతో ఫోన్ బంధం" అనే కాన్సెప్ట్‌తో ఈ శాలువాను రూపొందించారు. శాలువాపై నేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయగానే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు మనకు కనిపిస్తాయి. అంతేకాకుండా, కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల గొప్పతనాన్ని, యాదాద్రి ఆలయ వైభవాన్ని తెలిపేలా ఈ కోడ్‌ను తీర్చిదిద్దారు. కేవలం 15 రోజుల వ్యవధిలో ఇంతటి అద్భుతమైన శాలువాను విజయ్ కుమార్ రూపొందించడం విశేషం. నేతన్న నల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ: "మా నాన్నగారు గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేశారు. ఆయనే నాకు స్ఫూర్తి. గతంలో నేను రంగులు మారే చీరను, అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసినప్పుడు, అప్పటి సీఎం కేసీఆర్ గారి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం నా అదృష్టం. కేసీఆర్ గారు తెలంగాణకు చేసిన అభివృద్ధిని, మన వారసత్వ సంపదను పదిమందికి తెలియజేయాలనే ఆలోచనతోనే ఈ క్యూఆర్ కోడ్ శాలువాను రూపొందించాను. సిరిసిల్ల ఎప్పుడూ కొత్త ఆవిష్కరణలకు అడ్డా అని నిరూపించడమే నా లక్ష్యం," అని తెలిపారు. ఈ అద్భుత ఆవిష్కరణను కేటీఆర్ గారి ద్వారా కేసీఆర్ గారికి అందించాలనే తన కోరికను విజయ్ వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన కేటీఆర్, తప్పకుండా ఈ శాలువాను కేసీఆర్ గారికి అందజేస్తానని హామీ ఇచ్చారు. నేతన్నలకు కేటీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
- సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం





**హైదరాబాద్, డిసెంబరు 13:** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో సీఎం బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్‌రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

- సమస్యలు పక్కన పెట్టి ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

## బండి పీఆర్వో పోస్టుపై ఈటెల ఆగ్రహం




**హనుమకొండ, డిసెంబరు 13:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని.. తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

- లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత
- తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తడి

"తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించినవారు టపాసులు కాల్చుతూ చిందులు వేస్తున్నారు. ఐతే ఓడిన అభ్యర్థులు ఒక్కో రకంగా స్పందిస్తున్నారు. కొందరైతే తమకు ఓట్లు వేయాలని ఇంటింటికి డబ్బులు పంచామనీ, తమ డబ్బు తిరిగి ఇవ్వాలంటూ ఇంటింటికీ తిరిగి డిమాండ్ చేస్తున్నారు."



**నల్లగొండ, డిసెంబర్ 13:** తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఎకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.




## సంపాదకీయం

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి!

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు.

దేవ విభజన, స్వాతంత్రా÷–యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్‌ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చిరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.



# తిరువనంతపురం కార్పొరేషన్‌పై కాషాయ జెండా

- కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
- 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్డీఏ
- కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన
- పని చేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ




**తిరువనంతపురం, డిసెంబర్ 13:** తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో బీజేపీ 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు 4 దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ–ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

### దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే ప్రక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన ప్రక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

### భూపాలపల్లిలో దారుణ ఘటన

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 13:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

### ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే

### ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్ అండ్ రన్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్ అండ్ రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

# కాంగ్రెస్ అబద్ధాలను తిప్పికొట్టాలి



- ఎస్ఐఆర్ అంశంపై కాంగ్రెస్‌ది అనవసర రాద్ధాంతం
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రత్యూష్ కాంత్
- వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎన్. రామచందర్ రావు
- వర్చువల్ విధానంలో దిశానిర్దేశం చేసిన జాతీయ నేతలు

**హైదరాబాద్, డిసెంబర్ 13 (ఇదే నిజం):** ఎస్ఐఆర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలని భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చింది. ఈ అంశంపై వాస్తవాలను పార్టీ శ్రేణులకు వివరించేందుకు బీజేపీ జాతీయ మీడియా విభాగం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు (వర్క్ షాప్) నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వర్క్ షాప్‌లో బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రత్యూష్ కాంత్ వర్చువల్ విధానంలో (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) పాల్గొని మాట్లాడారు. ఎస్ఐఆర్ అంశంపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, లేనిపోని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, వాస్తవాలను గణాంకాలతో సహా వివరించారు. కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారాన్ని బీజేపీ నాయకులు, అధికార ప్రతినిధులు ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని ప్రత్యూష్ కాంత్ సూచించారు. సోషల్ మీడియాలోనూ, ప్రధాన మీడియాలోనూ వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పదాధికారులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విలువలు ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో స్వర్ణోత్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్లుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివృద్ధికి కృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు. పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ఎయిడెడ్ వ్యవస్థ రద్దయిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలకు అన్ని విధాలా అండగా నిలబడి, సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏ స్థాయికి వెళ్లినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాలను మర్చిపోవద్దని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి డాన్ బాస్కో పాఠశాలను దేశంలోనే అద్భుతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్

**అమరావతి :** రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# ఏపీకి పెట్టుబడులపై వైసీపీ ఫేక్ ప్రచారం

## తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం :** ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# కంభంలో స్పందన ఫైనాన్స్‌పై ఆగ్రహం

## మోసపూరిత విధానాలపై ఖాతాదారుల ఆందోళన

**ఒంగోలు :** ప్రకాశం జిల్లాలోని కంభం పట్టణానికి చెందిన స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నిర్వాకం వల్ల అనేక మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంస్థ మోసపూరిత కార్యకలాపాలపై ఆగ్రహించిన బాధితులు, సంస్థ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పలువురు బాధితులు దాదాపు 16 నెలల క్రితం తమ కుటుంబ అవసరాల కోసం ఈ సంస్థలో రుణాలు తీసుకున్నారు. వారు క్రమం తప్పకుండా తమకు కేటాయించిన లీడర్‌కు ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల మళ్లీ ఆర్థిక అవసరాల నిమిత్తం సంస్థను లోన్ అడిగేందుకు వెళ్లిన బాధితులకు ఊహించని షాక్ తగిలింది. పాత లోన్ సరిగ్గా చెల్లించలేదని, అందువల్ల కొత్త లోన్ మంజూరు కుదరదని సంస్థ సిబ్బంది చెప్పడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాము సకాలంలో చెల్లింపులు చేసినప్పటికీ, సంస్థ ఉద్దేశపూర్వకంగా తప్పుడు రికార్డులు సృష్టించి తమకు కోర్టు నోటీసులు కూడా పంపిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ సంస్థ మోసం కారణంగా తమ సిబిల్ స్కోరు పూర్తిగా దెబ్బతిందని, భవిష్యత్తులో ఇతర బ్యాంకులలో రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 15 మందికి పైగా ఇదే తరహాలో మోసానికి గురైనట్లు బాధితులు తెలుపుతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికైనా స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం స్పందించి, తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, వెంటనే న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# ఏపీలో ఉత్తమ పారిశ్రామిక విధానం




మొదటి పేజీ తరువాయి

ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు. పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# రెడ్ బుక్ పేరెత్తితేనే వణకిపోతున్నారు

## కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి :** మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారన్గి ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైకాపా నేతల సంతకాల సేకరణ ఓ నాటకమని, 151 నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారారో సంతకాలు సేకరిస్తే మంచిదని చురకలంటించారు. వైకాపా హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారని విమర్శించారు.

# చంద్రబాబుకు భారీ ఊరట



**అమరావతి :** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోన్గే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

## 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం

**అమరావతి :** రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్ధరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చున్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

# కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమానికి సంబంధించి వాహన ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర డీజీపీకి అధికారికంగా లేఖ రాసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ మేరకు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సేకరించిన కోటి సంతకాల పత్రాలు ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

# రోజా తీరుపై టీడీపీ నగరి నేతల ఆగ్రహం

## ఫ్రస్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ



**తిరుపతి :** మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహంచెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోం దంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు ఛైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

## మున్సిపల్ కార్మికులకు తాండూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంకీ క్యాప్ లు పంపిణీ



**తాండూరు మున్సిపాలిటీ, డిసెంబర్,13(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులకు తాండూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం క్యాపులను పంపిణీ చేశారు. చలికాలం ద ృశ్య కార్మికులు చల్లని చల్లలో పనిచేయుచున్నందున ఆరోగ్య సమస్యలు రాకుండా ఈ యొక్క క్యాప్ లను పంపిణీ చేస్తున్నట్లు లైన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈరోజు 90 మంది కార్మికులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు సాయంతో పాటు ఉచిత కంటి ఆపరేషన్లు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు అధ్యక్షులు శరణు బసప్ప తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గౌరీ శంకర్, ఓం ప్రకాష్ సోమాని, బసనప్ప, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జవాన్లు శ్రీనివాస్, సుభాష్ తదితరులున్నారు.

## జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల తనిఖీ



**కరీంనగర్ డిసెంబర్13( సమయం న్యూస్) :** జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న కరీంనగర్ లోని భగవతి పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు.పరీక్ష జరుగుతున్న తీరును, కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.


## 14 న రెండో విడత ఎన్నిక లలో ఓటు హక్కు వినియోగానికి ప్రభుత్వ ,ప్రవేటు సంస్థలకు సెలవు

- జిల్లా కలెక్టర్ కే హైమావతి..

**సిద్దిపేట డిసెంబర్13( సమయం న్యూస్) :**ఈనెల 14వ తేదీన జిల్లాలోని అక్బర్పేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూర్, దుబ్బాక, మిర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల 2వ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత 10 మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కావున ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- ఇల్లందు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ
- ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ



**ఎల్లందు డిసెంబర్13( సమయం న్యూస్).:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం నాడు ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు, సిబ్బంది భాధ్యతాయుతంగా మెలగాలని తెలిపారు.ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ, గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు రవూఫ్,నాగుల్ మీరా,హసీనా,రాజేందర్, సోమేశ్వర్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎస్పీ డాక్టర్ వినీత్ IPS
- ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పనిచేయాలి.
- రెండవ విడత ఎన్నికలకు 700 మంది పోలీసు అధికారులు సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాటు.
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలకాల మొహరంపు.



**నారాయణపేట, డిసెంబర్,13(సమయం న్యూస్) :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.నారాయణపేట, దామరగిద్ద, ధన్వా డ, మరికల్ మండలాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు,సిబ్బంది అందరికి నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. .గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 700 మంది పోలీసు అధికారులు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, నాలుగు మండలాలలో మొత్తం 28 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని సమస్య పరిష్కరించేందుకు 05 స్ట్రైకింగ్ ఫోర్స్, 05 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వీరు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసులతో మాట్లాడుతూ ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను, ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్ లలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 163 (బి.యన్.ఎస్.ఎస్)యాక్ట్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్,ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకు రాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు.ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత పై అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల్లో గెలుపొం దిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపు,ర్యాలీలకు అనుమ తి లేదని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.ఈ కార్యక్ర మంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, రఘునాథ్, సీఐ లు,ఎస్సై లు, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ దఫా పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మానకొండూర్, తిమ్మాపూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన





**మాన కొండూరు/ తిమ్మాపూర్ డిసెంబర్13( సమయం న్యూస్). :** రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# నస్కల్ గ్రామంలో 45 కోట్లతో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఎటిసి) నిర్మాణ శంకుస్థాపన

- 45 కోట్లతో పరిగికి ఆధునిక టెక్నాలజీ హబ్
- శిక్షణతోనే ఉద్యోగం.. ప్రభుత్వ కొత్త దిశ
- పరిగి అభివృద్ధికి మరో మైలురాయి
- రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్,(మం)డిసెంబర్,13(సమయం న్యూస్)**

సాంకేతిక నైపుణ్యత పెంచి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ ఎటిసి ( ఐటిఐ) ఏర్పాటు లక్ష్యం ఈ ప్రాంత విద్యార్థులకు టెక్నాలజీ సంబంధించిన కోర్సులు అందించాలని అలాగే ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ఎటిసి కళాశాలలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నామని గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 45 కోట్ల రూపాయలతో పరిగి నియోజకవర్గానికి సంబంధించి నటువంటి ఏటీపీ నస్కల్ వద్ద నిర్మిస్తున్నామని తెలిపారు. ఎటిసిలో 200 మందికి శిక్షణ అందరికి ఉద్యోగాలకు పెద్ద కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందని తెలిపారు. రెండు ఎకరాలలో నిర్మిస్తున్న ఎటిసి భవనంలో అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉంచుతామని విద్యార్థులు నైపుణ్య కోర్సులు నేర్చుకున్న తర్వాత మన సమీపంలో నిర్మిస్తున్న లగచర్ల పారిశ్రామిక వాడల్లో పనిచేయుటకు కూడా ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. భవిష్యత్తులో నైపుణ్యత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని కావున ఇలాంటి కళాశాలలో ఏర్పడినప్పుడు పిల్లలను విందులో చేర్పించి భవిష్యత్తు కొరకు నిరయం తీసుకోవాలని తల్లిదండ్రులను తెలిపారు. పరిగి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ రోడ్లు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చొరవతో ప్రత్యేక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి పరిగి నియోజకవర్గంలో జరుగుతుందంటే దానికి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కృషి ఎంతో ఉందని ఇలాంటి ఎమ్మెల్యేలను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని మంత్రి అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విధులు ఏర్పాటు చేసి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రస్తుతం అప్ప నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రహదారి మరియు వికారాబాద్ ,షాద్ నగర్ పట్టణాలకు నాలుగేళ్ల రహదారి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.పారిశ్రామికరణ వైపు ప్రపంచం అడుగులు వేస్తున్న సందర్భము లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీఐ కళాశాల లను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని దాని ద్వారా విద్యార్థులకు ఉపాధి కలిపించాలని లక్ష్యం తో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అదేవిధంగా రోడ్లు అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద యెత్తున సంస్కరణలు చేపట్టిందని, ఒఆర్ఆర్ నుండి లగచార్ల వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అధునాతన రోడ్డు సౌకర్యం కల్పిస్తాం మని, త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం తెలంగాణ లో మరో నూతన శకాని నిర్మిస్తుందని అన్నారు. ఈ ప్రాంతానికి రైల్వే లైన్ ఏర్పాటు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మన ప్రాంత ప్రజలకు రైల్వే లైన్ రాబోతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు మండలంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ల లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట డిసెంబర్13( సమయం న్యూస్)** :బెజ్జంకీ మండల కేంద్రంలోని సత్యసాయి గురుకుల విద్యానికేతన్, చిన్నకోడుర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం, సిద్దిపేట రూరల్ మండలం సంబంధించి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు స్వీకరణ కేంద్రం ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ...ఎన్నికల విధులకు నియమించిన అధికారులందరూ తప్పనిసరిగా ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు స్వీకరణ కేంద్రంలో రిపోర్ట్ చెయ్యాలని గైర్హాజరు అయిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బెజ్జంకి, చిన్నకోడుర్ మండలాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరికీ లంచ్ ఏర్పాట్లలో సరిగ్గా లేనందున అసహనం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికి కూడా అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు.స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్ లు అన్ని చెక్ చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, ఇతరత్ర సామాగ్రి అన్నియు సిబ్బంది అన్ని తనికి చేశాకే లంచ్ చేసి జోనల్ అధికారులతో కలిసి మీకు కేటాయించిన గ్రామాలకు వెళ్ళాలని తెలిపారు. గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లకు వెళ్లిన తర్వాత ఫర్నిచర్ మిగతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ అధికారులు ఉదయం 6 గంటలకు అన్ని సిద్ధం



చేసుకుని 7 గంటలకు ఓటింగ్ మొదలవ్వాలని ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతాన్ని అందివ్వాలని తెలిపారు. మధ్యాహ్నం 1 వరకు ఓటింగ్ కొనసాగాలని 1 తర్వాత కూడా ఓటర్లు లైన్ లో ఉన్నవారికే ఓటు వేయడానికి అనుమతించాలని తెలిపారు. పోలింగ్ సెంటర్ లో అన్ని సదుపాయాలతో పెద్దగా ఉన్న గదిని కౌంటింగ్ సెంటర్ కు ఏర్పాటు చేసుకుని మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ఏజెంట్, సిబ్బందికి ఎవ్వరికీ కూడా ఫోన్ అనుమతిలేదని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో రాత్రి భోజనం రేపటి అన్ని సదుపాయాలు కల్పించాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయా మండల ఎంపీడీవోలు, తాసిల్దార్ లో తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

● **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ డిసెంబర్13( సమయం న్యూస్)** : శనివారం దేవరకద్ర మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో,చిన్న చింత కుంట మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, కౌకుంట్ల మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ నెల14వ తేదీన జరుగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న పోలింగ్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు.బోజన ఏర్పాట్లను పరిశీలించారు

పి.ఓలు, ఓ.పి.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి హాజరు ఎన్నికల విధులకు హాజరు కాకుంటేవారిపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సస్పెన్షన్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో చిన్న చింత కుంట, కౌకుంట్ల ,దేవరకద్ర, హన్వాడ, మిడ్జిల్ కోయిల్ కొండ మండలాల్లో రెండవ విడత గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డ్ సభ్యుల స్థానాలకు ఎన్నికలు ఈ నెల 14 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. నిర్వహించనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన



పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును జోనల్ అధికారులు, రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు.

**గ్రామ పంచాయతీ ఎన్నికలు,సిబ్బంది వివరాలు**

దేవరకద్ర,సి.సి.కుంట, కౌకుంట్ల,కోయిల్ కొండ, మిడ్జిల్, హన్వాడ 6 మండలం లలో 151 జి.పి.లు,1334 వార్డ్ లకు ఎన్నికల కు గాను 9 సర్పంచ్ లు,267 వార్డ్ లకు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారుఏకగ్రీవం పోను 142 సర్పంచ్ లు,1065 వార్డ్ లకు ఎన్నికలు జరుగనున్నాయిరిటర్నింగ్ అధికారులు 164 మంది రిజర్వ్ తో కలిపి నియమించినట్లు,3503 మంది పి ఓ.లు,ఓ.పి.ఓ లు రిజర్వ్ తో కలిపి కేటాయింపు 45 జోన్ లకు 45 మంది జోనల్ అధికారులను,48 రూట్ లకు 67 మంది రూట్ అధికారులను రిజర్వ్ తో కలిపి నియమించారు పోలింగ్ సిబ్బంది,సామాగ్రి తరలింపుకు 148 బస్సులు రిజర్వ్ తో కలిపి ఏర్పాటు ప్రతి మండలం కు పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారి



# గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

● **డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జనరల్ అబ్జర్వర్-షేక్ యాస్మిన్ బాషా**

**నవాబ్ పేట మండలం, డిసెంబర్,13(సమయం న్యూస్** : గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష నవాబ్ పేట్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించారు.శనివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ సందర్శించారు.గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా పూర్తి నమ్మకంతో నిర్వహించాలన్నారు.అధికారులు స్వంత నిరయాలతో కాకుండా ఎన్నికల నిబంధనల మేరకు పనిచేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు.ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నత అధికారుల ద్వారా నివ ృత్తి చేసుకోవాలని. జనరల్ అబ్జర్వర్ తెలిపారు.ఇప్పటికే చాలామంది గతంలో జరిగిన ఎన్నికల్లో విధులు నిర్వహించారని, అట్టి అనుభవంతో ఎన్నికలను ఎలాంటి భయము లేకుండా విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

## రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, డిసెంబర్,13(సమయం న్యూస్)** : రెండవ విడత గ్రామా పంచాయతి ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారము కల్లెక్టరేట్ ఆవరణలో స్తానిక మీడియా తో మాట్లాడుతూ 175 గ్రామ పంచాయతీలకు 1520 వార్డ్స కు ఎన్నికలు జరుగు తాయని , వాటిలో కొన్ని ఏకగ్రీవం అయినవని తెలిపారు. ఓటింగ్ సమయము ఉదయం 7 .00 గంటలకు మొదలవుతుంది, కులం మతం, జాతి వివక్ష చూపకుండా ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజా స్వామ్యం వ్యవస్థలో ఓటర్లు తమ ఓటును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకుంటేనే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుందని,గ్రామాలు అభివ ృద్ధి చెందుతాయని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరికి లభించిన విలువైన హక్కు మాత్రమే కాకుండా, ఒక గొప్ప బాధ్యత అని అన్నారు. ఓటు వేయక పోవడం ఒక రకమైన తప్పని,ఓటు అనేది కేవలం ఒక గుర్తుకే వేయడం కాదని,అది మన భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధం, దాన్ని దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకున్నప్పుడే ఓటుకు విలువ ఉంటుందన్నారు. డబ్బు, మద్యం, బహుమతులు లేదా ఇతర ప్రలోభాలకులోను కాకుండా ఓటును వినియోగించుకోవాలని తెలిపారు.



గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు నిర్వహించనున్న సి. సి .కుంట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ.ఏ.ఎస్.,

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ బాక్సుల సురక్షిత తరలింపు




**నారాయణపేట, డిసెంబర్,13(సమయం న్యూస్)** : గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగా నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ బాక్సులను సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సాయుధ పోలీసు బలగాల పటిష్టమైన భద్రత నడుమ సురక్షితంగా తరలించడం జరిగింది.ఈ తరలింపు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. పోలింగ్ బాక్సులు అన్ని పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకున్నాయని అధికారులు తెలిపారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, ఇన్సిడెంట్ ఫ్రీగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు నిరరేయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# బాధ్యత గా ఓటు హక్కు వినియోగించుకోవాలి..

● **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్ డిసెంబర్13( సమయం న్యూస్).** : రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించి వంద శాతం పోలింగ్‌కు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.శనివారం బోరజ్, జైనథ్, బేల, సాత్నాల మండలాల్లోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. డిసెంబర్ 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకురావాలని, చివరి సమయంలో గందరగోళం లేకుండా నిర్ణీత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీక ృష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెండవ విడత లో కూడా సత్తా చాటుదాం

● **ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ జిల్లా చైర్మన్**



**ఖమ్మం డిసెంబర్ 13 : ( సమయం న్యూస్ )** :మొదటి విడతలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రదర్శించిన తాతను రెండవ విడతలో కూడా ప్రదర్శించాలనిఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ ఖమ్మం జిల్లా చైర్మన్ ఎం ఏ. సమద్ శనివారం ఒక ప్రకటనల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు , సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తల క ృషి ఫలితమే మొదటి విడతలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామపంచాయతీలను కైవసం చేస్తుందని తెలిపారు. ఇదే విధమైన అకుంఠిత దీక్షతో రెండవ విడత గ్రామ పంచాయతీలలో విజయం సాధించాలని కోరారు.

## ఫేస్-2 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS



**వికారాబాద్, డిసెంబర్,13(సమయం న్యూస్) :** ఫేస్-2 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ శనివారం జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ముఖ్యంగా నవాబ్‌పేట్, మోమిన్‌పేట్, మార్పల్లి, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

## మొక్కులు తీర్చుకున్న బిజెపి సర్పంచ్ ఉప సర్పంచ్



దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయిన దివ్య రాజకుమార్ ఉప సర్పంచ్ గా ఎన్నికైన బారు నాగలక్ష్మి అరవింద్ బీజేవైఎం మండల అధ్యక్షుడు జూపల్లి సాయికిరణ్ దాతరపల్లి గ్రామం నుండి యాదగిరిగుట్టకు పాదయాత్రగా వెళ్లి నరసింహ స్వామి మొక్కు చెల్లించుకోవడం జరిగింది దాతరపల్లి గ్రామ సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు ఎల్లవేళలా సహాయపడుతూ గ్రామ అభివృద్ధి జరిగేలా మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషితో ఊరిని ముందు స్థానంలో ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ విభూతి భరత్ గుర్రాల భరత్ గుర్రాల యాదగిరి జూపల్లి నర్సింలు ఆర్‌ఎస్‌ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ఒక్క ఓటుతో సర్పంచ్ పీఠాన్ని దక్కించుకున్న షేక్ రుబీనా



**రాయపోల్,డిసెంబర్,13** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపోల్ మండలం సయ్యద్‌నగర్ గ్రామంలో ఆసక్తికర ఫలితం వెలువడింది. రెండు రోజుల క్రితం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి మహ్మద్ రేష్మ, షేక్ అస్మా, షేక్ రుబీనా ముగ్గురు అభ్యర్థులు పోటీకి దిగారు. గ్రామంలో మొత్తం 370 ఓట్లు ఉండగా, అందులో 275 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఓట్ల లెక్కింపులో షేక్ అస్మాకు 6 ఓట్లు మాత్రమే నమోదయ్యాయి. మహ్మద్ రేష్మ కు 130 ఓట్లు రాగా, షేక్ రుబీనాకు 131 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో షేక్ రుబీనా విజయం సాధించి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తీవ్ర ఉత్కంఠ నడుమ జరిగిన లెక్కింపులో చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. చివరకు ఒక్క ఓటు ఆధిక్యతతో షేక్ రుబీనా విజేతగా నిలవడంతో గ్రామంలో ఎన్నికల ఫలితంపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఒక్క ఓటే గెలుపు, ఓటములను నిర[illegible]యించిన ఈ ఫలితం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## గతంలో పతి.. ఇప్పుడు సతి



**రాయపోల్,, డిసెంబర్ 13 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 2019 లో భర్త మద్ద ప్రవీణ్ గెలిస్తే ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో బేగంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా మద్ద గీత గెలుపొందారు. బేగంపేట గ్రామంలో 887 మంది ఓటర్లు ఉన్నాయి. బేగంపేట బీసీ మహిళ కు రిజర్వేషన్ కేటాయించడంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మద్ద ప్రవీణ్ తన భార్య గీత ను బిఆర్ఎస్ మద్దతుతో బరిలో నిలిపారు. హెూరాహెూరి ప్రచారం లో ప్రత్యర్థి తీగుళ్ల లక్ష్మి పై 297 ఓట్ల మెజారిటీ తో గీత గెలుపొందారు.

# ప్రజలు స్వేఛ్ఛగా న్యాయబద్ధంగా ఓటు వేయండి

- జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్ 3 : ( సమయం న్యూస్ ) :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేఛ్ఛ, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేడు (డిసెంబర్ 14న) రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికలిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు (డిసెంబర్ 14) ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల (ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేఛ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిరీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు యం.వి. మధుసూదన్, శ్రీలత, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు, తహసీల్దార్లు సుధాకర్, రవి కుమార్, యంపిడివో లు రవీందర్, జశ్వంత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రెండో విడత పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు

- సమస్యాత్మక గ్రామాల్లో అడిషనల్ డీసీపీల పర్యవేక్షణ
- 1059 కేసుల్లో 7129 మందిని బైండోవర్
- విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం డిసెంబర్ 13 : ( సమయం న్యూస్ ) :** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. రెండో విడత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే పోలీస్ బలగాలు చేరుకున్నాయని అన్నారు. ప్రజల స్వేఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అడిషనల్ డిసిపిల పర్యవేక్షణలో పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న మండలల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీలలో సరియైన పత్రాలు లేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షల విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే 1059 బైండోవర్ కేసుల్లో 7129 మందిని బండోవర్ చేసినట్లు వివరించారు. రెండో విడతల పోలింగ్ లో 77 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163 యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో గెలుపొందిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## మద్దెలబీడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**దామరగిద్ద మండలం,డిసెంబర్,13(సమయం న్యూస్) :** జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ జరిగే నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మద్దెలబీడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఆదివారం పోలింగ్ కోసం సిబ్బంది చేస్తున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. గ్రామంలో ఎన్ని వార్డులు? ఎంత మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 10 వార్డులు, 2003 మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో తెలిపారు. అయితే 10 వార్డుల పోలింగ్ కోసం గదుల కొరత ఉందని పోలింగ్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఉన్న గదిలో పార్టిషన్ చేయాలని, పక్కన ఉన్న అదనపు గదిని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఒక ఓపీవో కూడా అవసరమని ఆర్వో కోరగా రిజర్వ్ లో ఉన్న వారిని రప్పించాలని కలెక్టర్ ఎంపీడీవో ను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతి కల్పించాలని, రాత్రి భోజనం ఏర్పాటు చేయించాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో దామర గిద్ద తహసిల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్

**మెదక్ డిసెంబర్13( సమయం న్యూస్) :** శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరి యల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్ర మంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వ హణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పో లింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్య వేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుం దని తెలిపారు. . ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచిం చారు. ఈ కార్య క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవ కే తిరుమల పూర్ గ్రామ ప్రజల మొగ్గు.?

**బాన్సువాడ డిసెంబర్ 13( సమయం న్యూస్) :** బాన్సువాడ మండలం తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికలు ఈసారి విశ్వాసం, స్థిరత్వం, అభివృద్ధి అంశాల చుట్టూ తిరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మ్యాడ అనసూయ గోపాల్ రెడ్డి పేరు గ్రామ రాజకీయాల్లో బలంగా వినిపిస్తోంది. ఆమెకు అనుకూలంగా మారుతున్న పరిస్థితులకు వ్యక్తిగత ఇమేజ్‌తో పాటు రాజకీయ అండదండలు, గతంలో జరిగిన అభివృద్ధి పనుల అనుభవం ప్రధాన కారణాలుగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ముఖ్యంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి అండదండలు అనసూయమ్మకు పెద్ద బలంగా మారాయి. బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు పేరుగాంచిన నాయకుడిగా ఆయనకు ఉన్న గుర్తింపు తిర్మలాపూర్ ప్రజలపై స్పష్టమైన ప్రభావం చూపుతోంది. తాగునీరు, రహదారులు, సాగునీటి వసతులు వంటి అంశాల్లో గతంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. అటువంటి నాయకుడి మద్దతు అనసూయమ్మ అభివృద్ధి ప్రణాళికలపై నమ్మకాన్ని పెంచుతోంది. అదేవిధంగా కాసుల బాలరాజు సహకారం కూడా అనసూయమ్మకు విశ్వసనీయతను పెంచే అంశంగా నిలుస్తోంది. అభివృద్ధి పనుల్లో చొరవ, పరిపాలనా అనుభవం ఉన్న నాయకుడిగా ఆయనకు ఉన్న పేరు గ్రామస్థాయిలోనూ ప్రతిధ్వనిస్తోంది. గతంలో గ్రామాలు, మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాత్రను ప్రజలు గుర్తిస్తున్నారు. ఈ అనుభవం అనసూయమ్మ ప్రచారానికి బలమైన ఆధారంగా మారుతోంది. పోచారం భాస్కర్ రెడ్డి మద్దతు మరో కీలక అంశంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్షేత్రస్థాయి రాజకీయాల్లో అనుభవం, కార్యకర్తలతో ఉన్న సన్నిహిత అనుబంధం ఆయనకు ప్రధాన బలం. ప్రజల సమస్యలపై తీసుకున్న చొరవ, గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేసిన తీరు ఇప్పటికీ ప్రజల్లో చర్చనీయాంశంగా ఉంది. ఈ ముగ్గురు నాయకుల అండదండలు అనసూయమ్మను రాజకీయంగా మరింత బలంగా నిలబెడుతున్నాయి. అనసూయమ్మ కుటుంబం గ్రామంలో వివాద రహిత కుటుంబంగా గుర్తింపు పొందింది. ఇది ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిన ముఖ్య అంశం. ప్రజల్లో ఎప్పుడూ అందుబాటులో ఉండే కొడుకు మల్లారెడ్డి పాత్రను గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. పదవుల ఆశ లేకుండా గత ముప్పై ఏళ్లుగా గ్రామ ప్రజల మధ్యే ఉంటూ చేసిన సేవలు కుటుంబానికి మంచి పేరును తీసుకొచ్చాయి. ఈ విశ్వాసమే అనసూయమ్మకు ప్రధాన రాజకీయ బలంగా మారింది.



మాజీ సర్పంచ్ జిన్న రఘురామయ్య అనసూయమ్మ కోసం ముమ్మరంగా ప్రచారం చేయడం కూడా ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేస్తున్న అంశంగా కనిపిస్తోంది. గ్రామ పాలనపై అనుభవం ఉన్న వ్యక్తిగా ఆయన మద్దతు అనసూయమ్మకు పరిపాలనా సామర్థ్యం ఉందన్న భావనను ప్రజల్లో బలపరుస్తోంది. ఇక ప్రత్యర్థుల విషయానికి వస్తే, వివాదాస్పద వ్యక్తులు ఉండటం ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామానికి ప్రశాంతమైన, సమన్వయపూర్వక నాయకత్వం అవసరమన్న భావన బలపడుతోంది. ఈ అంశాలు అనసూయమ్మకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజు, పోచారం భాస్కర్ రెడ్డి ల అండదండలు, గతంలో జరిగిన అభివృద్ధి పనుల అనుభవం, అనసూయమ్మ కుటుంబానికి ఉన్న విశ్వాసం అన్నీ కలిసి ఆమెను విజయావకాశాల వైపు బలంగా నడిపిస్తున్నాయి. తిర్మలాపూర్ గ్రామ రాజకీయాల్లో ఈసారి ప్రజల దృష్టి స్థిరత్వం, అభివృద్ధి వైపే కేంద్రీకృతమవుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది.

# రెండో దశ పోలింగ్ కు సర్వం సిద్ధం

- వంద శాతం పోలింగ్ జరగాలి
- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్
- లింగం పేట, ఎల్లారెడ్డి, నిజాం సాగర్ మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల సందర్శన



**కామారెడ్డి డిసెంబర్13( సమయం న్యూస్). :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా రెండవ విడత ఎన్నికలు ఆదివారం డిసెంబర్ 14 వ తేదీన మాక్ పోల్ అనంతరం ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డివిజన్ లో వార్డ్స్ మొత్తం 1654

| | |
|---|---|
| గాందారి లో వార్డ్స్ | 366 |
| లింగం పేట్ | 342 |
| మహ్మద్ నగర్ | 112 |
| నాగిరెడ్డి పెట్ | 232 |
| నిజాం సాగర్ | 122 |
| పిట్లం | 234 |
| ఎల్లారెడ్డి | 246 |
| నామినేషన్ దాఖలు చేయని వార్డులు. | 5 |
| ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు. | 776 |
| పోలింగ్ జరిగే వార్డుల బ్యాలెన్స్ | 873 |
| పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య. | 2655 |
| గ్రామ పంచాయతీలు మొత్తం. | 197 |
| గాంధారి. | 45 |
| లింగం పేట. | 41 |
| మహ్మద్ నగర్ | 13 |
| నాగిరెడ్డి పేట. | 27 |
| నిజాం సాగర్. | 14 |
| పిట్లం. | 26 |
| ఎల్లారెడ్డి. | 31 |
| ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు | 44 |
| పోలింగ్ జరిగే %టా | 153 |
| పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య. | 506 |
| మొత్తం ఓటర్ల సంఖ్య. | 189177 |
| పురుషులు | 90739 |
| స్త్రీలు. | 98435 |
| ఇతరులు. | 3 |
| గాంధారి ఓటర్ల సంఖ్య. | 40447 |
| లింగం పేట. | 38148 |
| మహ్మద్ నగర్. | 14021 |
| నాగిరెడ్డి పేట. | 25863 |
| నిజాం సాగర్. | 14279 |
| పిట్లం. | 35526 |
| ఎల్లారెడ్డి. | 20893 |

189177ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా లింగం పేట మండలం, ఎల్లారెడ్డి మండలం, నిజాం సాగర్ మండలాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించారు .పంపిణీ కార్యక్రమం ముగిసిన వెంటనే తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలం లో చేరుకొని ఎన్నికల సామాగ్రి నీ ఒకసారి చెక్ చేసుకొని సిద్ధంగా ఉండాలని,ఉదయం 7 గంటల కు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం1.00 గంటకు ముగించాలన్నారు. పోలింగ్ వంద శాతం జరగాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కొరకు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. శీతాకాలం దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, పార్థ నరసింహా రెడ్డి ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండ కూడదు.

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్13( సమయం న్యూస్).:** శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి, మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, త్రాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## రాయపోల్‌లో గడ్డివాము దగ్ధం



**రాయపోల్,(డిసెంబర్ 13:** మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన ఇప్ప కృషకు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని దగ్ధమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. రైతు ఇప్ప కృషతెలిపిన వివరాల ప్రకారం మధ్యాన%శీ% సమయంలో ప్రమాద వశాత్తూ గడ్డి వాముకు మంటలు అంటుకుని సుమారు 300 మోపులు కాలిపోయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. అగ్నిమాపక వాహనం సకాలంలో రావడంతో మరింత నష్టం జరగకుండా నిలువరించగలిగినట్లు తెలిపారు. గడ్డివాము పూర్తిగా కాలిపోవడంతో దాదాపు రూ.20 వేల నష్టం జరిగినట్లు రైతు కృష తెలిపారు.

## మంతూరు సర్పంచ్‌గా పర్వేజ్ అహ్మద్ ఘన విజయం

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ



**రాయపోల్,(ఆంధ్రప్రభ),డిసెంబర్ 13:** రాయపోల్ మండలం మంతూరు గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పర్వేజ్ అహ్మద్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి, మంతూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందారం సంతోష,వార్డు సభ్యులు,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాజాపూర్ పోలింగ్ కేంద్రం పరిశీలన కలెక్టర్



**నారాయణపేట మండలం, డిసెంబర్,13(సమయం న్యూస్) :** రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించే నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సందర్శించి ఆదివారం నాటి పోలింగ్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కాగా జాజాపూర్ లో మొత్తం 12 వార్డులు, 4186 మంది ఓటర్లు ఉన్నారు. అయితే జాజాపూర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రమని, సీసీ కెమెరాల ఏర్పాటు చేశారా లేదా అని కలెక్టర్ ఎంపిడివోను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలని, ఓటర్లు అధికంగా ఉన్నారని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో జాప్యం లేకుండా చూసుకోవాలని ఆర్వో కు సూచించారు. అలాగే 2 వేల కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కోటకొండ, కొల్లంపల్లి గ్రామాలలోనూ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవో సుదర్శన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరేంద్ర కృష, నోడల్ అధికారి అబ్దుల్ ఖలీల్,రంగారావు,డీపీ ఆర్వో రషీద్, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు




**హన్మకొండ డిసెంబర్13( సమయం న్యూస్).:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 14వ తారీకును వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం( 144 సెక్షన్) ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు అనగా 13తారీఖు ఉదయం 6 గంటల నుండి 14తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

## ఓటు హక్కును ఓటర్లు బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం డిసెంబర్13( సమయం న్యూస్) :** ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని...ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని.... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారురేపు జరగనున్న రెండవ విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగు నీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని.. పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీన (ఆదివారం ) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉ ంటుందని... మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష.

**సంగారెడ్డి డిసెంబర్13( సమయం న్యూస్).:** జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్, సిద్దిపేట జిల్లాలో ఆరవ తరగతిలో 80 సీట్ల కై 2026 బి27 విద్యా సంవత్సరంలో ప్రవేశానికై నిర్వహింపబడిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ ఎంపిక పరీక్ష 2026 శనివారం నాడు ప్రశాంతంగా జరిగిందని విద్యాలయ ప్రధాన చార్యులు శ్రీ దాసి రాజేందర్ గారు తెలియజేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తము 4754 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 3976 మంది హాజరయ్యారు .778 మంది గైర్హాసరయ్యారు. హాజరు శాతము 83.63.మెదక్ జిల్లాలో ఆరు కేంద్రాల్లో 11 97 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 1002 అభ్యర్థులు హాజరయ్యారు .195 మంది గైర్హాజరయ్యారు .హాజరు శాతం 83.70.సిద్దిపేట జిల్లాలో గల ఏడు కేంద్రాలలో 1739 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారు .అందులో 1453 మంది హాజరయ్యారు .286 మంది గైర్హాజరయ్యారు. హాజరు శాతము 83.55. సంగారెడ్డి జిల్లాలో 1818 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 1512 మంది అభ్యర్థులు హాజరయ్యారు .306 మంది అయ్యారు హాజరు శాతం 83.16.ఉమ్మడి జిల్లాలో సుమారు 22 పరీక్ష కేంద్రాలలో నిర్వహింపబడిన ఈ ప్రవేశ ఎంపిక పరీక్ష విజయవంతంగా పూర్తి అయినందుకు సహకరించిన మూడు జిల్లాల కలెక్టర్లకు, మూడు జిల్లాల విద్యాశాఖ అధికారులకు మరియు వారి సిబ్బందికి ప్రిన్సిపాల్ గారు తమ ధన్యవాదాలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన సిపి



గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల సందర్భంగా గీసుగొండ, సంగెం, ఐనవోలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి సందర్శించారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సంబంధిత మండల విద్యాధికారులు మరియు రెవెన్యూ విభాగం అధికారులు సందర్శించడమైనది. మూడు జిల్లాల సూపరింటెంట్స్ఆఫ్ పోలీస్ వారి సహకారంతో అన్ని పరీక్ష కేంద్రాలలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు జరిగినవి. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వైద్యాధికారులు అన్ని కేంద్రాలకు ఆరోగ్యశాఖ సిబ్బందిని పంపించడం జరిగింది.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ డిసెంబర్13( సమయం న్యూస్).:** బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్‌లో సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన సుదర్శన్ రెడ్డి, రవీంద్రచారి, యాదగిరి, కృష్ణమూర్తి, అజిదుద్దీన్, ఉప్పలయ్య, సారంగపాణి, రాజేశ్వరి సీపీని శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు.

## రెండో విడత ఎన్నికల ఏర్పాట్లూ పూర్తి

● జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

● ఐదు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు

**హనుమకొండ: డిసెంబర్13( సమయం న్యూస్):** హనుమకొండ జిల్లాల్లోని ఐదు మండలాల్లో ఈ నెల 14న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనుండగా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఆయా మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులు శుక్రవారం ఏర్పాటు చేశారు. హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ధర్మసాగర్,హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో,ఐనవోలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అందజేసేందుకు టెంట్లు వేసి కౌంటర్లు, ఫర్నిచర్, తాగునీరు, భోజన వసతి, తదితర ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రితో గ్రామ పంచాయతీల వారీగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి .

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ .




**భూపాల పల్లి డిసెంబర్13( సమయం న్యూస్).:** శనివారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల మండలాల్లో 82728 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాన్గుల కొరకు వీల్ ఛైర్లు అందు బాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచిం చారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు.

విధులు నిర్వహించు సిబ్బంది

పోలింగ్ అధికారుల సంఖ్య: 833

అదనపు (రిజర్వ్) సిబ్బంది: 924

మొత్తం పోలింగ్ సిబ్బంది: 1757

అలాగే పర్యవేక్షణ కోసం నలుగురు జిల్లా స్థాయి అధికారులు,13 మంది జోనల్ అధికారులు, 17 మంది రూట్ అధికారులు, 26 మంది మైక్రో అబ్జర్వర్లు, 33 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 769 బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా రెండవ విడత ఎన్నిక

● బాధ్యత యుతం గా ఎన్నికల విధులు

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం డిసెంబర్13( సమయం న్యూస్) :** ఆదివారం జరిగే రెండవ విడత ఎన్నికల సందర్భంగా...జనగాం, బచ్చన్నపేట, నర్మేట్ట, తరిగొప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో జరుగుతున్న మెటీరియల్ పంపిణి ని సరిగ్గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు..

జనగాం,బచ్చన్నపేట, మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించి..... మెటీరియల్ పంపిణి ప్రక్రియ ను పరిశీలించారు..డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారుతాగునీటి వసతి,అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులను పరిశీలించారు పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారుసకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు, మైక్రో అబ్సర్వర్ లకి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్

**జనగాం డిసెంబర్13( సమయం న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా..ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఈరోజు పరిశీలించారు.మొదటగా తరిగొప్పుల మండలంలోని తరిగొప్పులలో ఏర్పాటు చేసిన ను పరిశీలించిన అదనపు కలెక్టర్ పోలింగ్ పార్టీల బయలుదేరు, ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ ఏర్పాట్లు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా సమీక్షించారు.తదుపరి నర్మెట్ట మండలంలోని నర్మెట్టలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ %% రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను కూడా పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా, సమయపాలనతో నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...డిస్ట్రిబ్యూషన్ %డ% రిసెప్షన్ సెంటర్లు ఎన్నికల నిర్వహణలో కీలకమైన కేంద్రాలు. పోలింగ్ బృందాలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని.. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయి పారదర్శకతతో, శాంతియుతంగా సాగాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాలలో జనగాం, లు, తహసీల్దార్లు, లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు. మధుకర్ బాబు.




**మహబూబాబాద్ డిసెంబర్13( సమయం న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలు -2025, సందర్భంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, మధుకర్ బాబు కూచిపూడి, వ్యయ పరిశీలకులు జి. శ్రీనివాస్, జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరిగే మండలాలలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు, ఆయన చిన్న గూడూరు, నరసింహ పేట, దంతాలపల్లి, తొర్రూరు, లలో పర్యటించారు, జిల్లా వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, నామాలపాడు, గంగారం, కొత్తగూడ, మండల పరిధిలో ఉన్న చెక్పోస్టులను అభ్యర్థుల యొక్క వ్యయ ప్రణాళికలను పరిశీలించారు, ఈ సందర్భంగా వారు ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం ప్రతి ఒక్క అభ్యర్థులు నడుచుకోవాలని, అందుకు జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు ,రిటర్నింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అభ్యర్థులకు అవగాహన కల్పించాలని వారు సూచించారు,

# అభిమానుల ఆగ్రహం

### కోల్‌కతాలో మ్యాచ్ ఆడకుండానే వెనుదిరిగిన మెస్సీ

### కుర్చీలు విరగ్గొట్టి హంగామా

### క్షమాపణలు చెప్పిన మమతా బెనర్జీ





ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

## కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

### వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం



ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

# నేడు సౌతాఫ్రికాతో మూడో టీ20

### ధర్మశాల వేదికగా టఫ్ ఫైట్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో రెండో టీ20లో ఓడిన టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్, సౌతాఫ్రికా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. పేలవ బౌలింగ్, చెత్త బ్యాటింగ్‌తో రెండో టీ20లో ఓడిన టీమిండియా.. ఆ తప్పిదాలను సవరించుకొని మళ్లీ విజయాల బాట పట్టాలని భావిస్తుండగా.. అదే జోరును కొనసాగించి సిరీస్‌పై పట్టు సాధించాలనే యోచనలో ఆతిథ్య సౌతాఫ్రికా ఉంది. తొలి రెండు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగియడంతో మూడో టీ20 అయినా రసవత్తరంగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాయం నుంచి కోలుకొని ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్ 4, 0 పరుగులతో తీవ్రంగా నిరాశపర్చాడు. గిల్ కోసం అసాధారణ ప్రదర్శన కనబర్చిన సంజూ శాంసన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది. కానీ గిల్ మాత్రం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. సంజూ తర్వాత 14 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై చేసిన 47 పరుగులే అత్యధికం. ఈ గణంకాల నేపథ్యంలోనే గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇవ్వచ్చు. ఒకవేళ గిల్‌ను తప్పిస్తే మాత్రం సంజూ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ రెండు టీ20ల్లో నిరాశపర్చాడు. భారీ షాట్లతో విరుచుకుపడినా పెద్ద స్కోర్లు నమోదు చేయలేకపోయాడు. మూడో టీ20లో అతను చెలరేగాల్సి ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. గతేడాదిగా అతను తీవ్రంగా తడబడుతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. నాలుగో స్థానంలో తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు. తొలి టీ20లో సత్తా చాటిన హార్దిక్ పాండ్యా.. రెండో మ్యాచ్‌లో నిరాశపర్చాడు. శివమ్ దూబే కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. జితేష్ శర్మ తన వంతు సహకారం అందిస్తున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నా.. అర్ష్‌దీప్ సింగ్ నిలకడలేమి ప్రదర్శనతో జట్టు పరాజయానికి కారణమయ్యాడు. అతను మెరుగ్గా రాణించాల్సి ఉంది.

**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

## అభిషేక్ శర్మ కింగ్ కోహ్లీని బీట్ చేస్తాడా..?



భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు. సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు తరఫున ఆడుతున్న ఈ యువ సంచలనం.. ఇప్పుడు ఏకంగా టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ తొమ్మిదేళ్ల నాటి ఓ అరుదైన రికార్డును బద్దలు కొట్టేందుకు చేరువలో ఉన్నాడు. ఈ సిరీస్‌లోని మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అదుతే ప్రదర్శన చేస్తే, ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం అభిషేక్ ముందుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌లో ఆడుతున్న అభిషేక్ శర్మకు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలు దక్కినా, వాటిని పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాడు. రెండు మ్యాచ్‌ల్లోనూ 17 పరుగుల చొప్పున మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో జట్టుకు ఆశించిన శుభారంభం దక్కలేదు. అయినప్పటికీ, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అతడు అదరగొడితే, విరాట్ కోహ్లీ 2016లో నెలకొల్పిన ఓ భారీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది. భారత మాజీ సారథి విరాట్ కోహ్లీ 2016 క్యాలెండర్ సంవత్సరంలో అదుతే ఫామ్‌తో చెలరేగిపోయాడు. ఆ ఏడాది మొత్తం 31 టీ20 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 1,614 పరుగులు సాధించి.. ఒక సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత ఆటగాడిగా అప్పటికే రికార్డు సృష్టించాడు. ఈ రికార్డు ఇప్పటికీ పదిలంగా ఉంది. తాజా క్యాలెండర్ సంవత్సరం (2025)లో అభిషేక్ శర్మ అదుతేమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఇప్పటివరకు 39 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ యువ ఓపెనర్ 1,533 పరుగులు సాధించాడు. ఇప్పటికే అతడు 2022లో సూర్యకుమార్ యాదవ్ (1503 పరుగులు) నెలకొల్పిన రికార్డును అధిగమించాడు. ఇప్పుడు అభిషేక్ దృష్టి మొత్తం విరాట్ కోహ్లీ రికార్డు మీదే ఉంది. కోహ్లీ రికార్డును అధిగమించాలంటే అభిషేక్ శర్మకు ఇంకా కేవలం 82 పరుగులు మాత్రమే అవసరం. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు ఉండగా, ఈ యువ బ్యాటర్ ఈ రికార్డును ఖచ్చితంగా బద్దలు కొట్టగలడని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరగనుంది. ధర్మశాల మైదానంలో బౌండరీలు చిన్నగా ఉండటం, అలాగే తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు కూడా 187గా ఉండటం వల్ల బ్యాటర్లకు ఈ పిచ్ బాగా అనుకూలిస్తుంది. కాబట్టి, అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో మంచి స్కోరు చేసి రికార్డుకు చేరువయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్ సిరీస్‌కు కీలక మలుపుగా మారనుంది. అలాగే అభిషేక్ రికార్డుపై కూడా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# గూగుల్ ట్రెండ్స్‌లో టాప్ లేపిన సూర్యవంశీ




2025లో క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోతోంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో మొదలైన వైభవ్ జోరు ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 ఆసియా కప్‌లోనూ కొనసాగుతోంది. ఈ ఏడాదిలో వైభవ్ ఆయా టోర్నీల్లో కలిపి ఇప్పటిదాకా నాలుగు సెంచరీలు బాది ఔరా అనిపించాడు. ఈ క్రమంలో మరో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది గూగుల్?లో అత్యధిక మంది సెర్చ్ చేసిన వ్యక్తుల పేర్లలో వైభవ్ సూర్యవంశీ టాప్ ప్లేస్ దక్కించుకున్నాడు. గత ఏడేనిమిది నెలలుగా క్రికెట్‌లో రాణిస్తుండడంతో ఈ యువ సంచలనం పేరు మార్మోగిపోతోంది. ఈ క్రమంలో గూగుల్‌లో అతడి గురించి సెర్చ్ చేసేవారి సంఖ్య కూడా అమాంతం పెరిగిపోయింది. దీంతో 2025 గూగుల్ సెర్చ్ ట్రెండ్స్‌లో భారత్‌లో అత్యధిక మంది సెర్చ్ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ కొట్టాడు. కాగా, ఈ జాబితాలో ప్రియాంశ్ ఆర్య రెండో ప్లేస్‌లో ఉండగా, టీమ్‌ఇండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇటీవల ముగిసిన మహిళల వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్‌లో అదుతే శతకంతో భారత్‌ను గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ పేరు ఐదో ప్లేస్‌లో ఉంది. అయితే స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే వైభవ్ గురించే ఎక్కువ మంది శోధించడం ఇక్కడ మరో విశేషం. ఈ ఇద్దరు లెజెండ్స్ టాప్ 10లో కూడా లేరు. ప్రస్తుతం వైభవ్ అండర్ 19 ఆసియా కప్?లో ఆడుతున్నాడు. శుక్రవారం భారత్-యూఏఈ మ్యాచ్‌లో వైభవ్ 171 పరుగులతో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఈ మ్యాచ్ అనంతరం గూగుల్ ట్రెండ్స్ గురించి అతడు స్పందించాడు. ఇలాంటి వాటిపై తాను పెద్దగా దృష్టి పెట్టనని అన్నాడు. "ఇలాంటి వాటిపై నేను దృష్టి పెట్టను. నా ఆటపైనే దృష్టి పెడతాను. దీని గురించి నేను విన్నాను. ఇవి బాగానే అనిపిస్తాయి. కానీ ఎక్కువగా వీటి గురించి ఆలోచించను. త్వరగా మూవ్ ఆన్ అయిపోతాను" అని మ్యాచ్ తర్వాత జరిగిన వైభవ్ అన్నాడు. కాగా, ఆసియా కప్ అండర్ 19లో యూఏఈపై తాజా మ్యాచ్‌లో చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. ఇక ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ సెంచరీ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే సయ్యద్ ముస్తాక్‌లో శతకం సాధించిన అతి పిన్న వయస్కుడి (14ఏళ్లు)గా రికార్డు సృష్టించాడు.

# కలెక్షన్స్‌లో అఖండ తాండవం



నందమూరి బాలయ్య నటించిన 'అఖండ 2' థియేటర్లలో మాస్ తుఫాను స ృష్టిస్తోంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమై తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. బాలయ్య నట విశ్వరూపం, హై వోల్టేజ్ యాక్షన్, ఆధ్యాత్మిక ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ షోస్ హౌస్‌ఫుల్‌గా నడుస్తున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.65 నుంచి రూ.80 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే అవకాశం ఉంది. ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే రూ.150 కోట్ల గ్రాస్ దాటే ఛాన్స్ ఉందని టాలీవుడ్‌లో చర్చ సాగుతోంది.బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలయ్య హీరోగా తెరకెక్కిన ' అఖండ 2 ' థియేటర్లలో భారీ రెస్పాన్స్‌తో దూసుకుపోతోంది. డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమైన ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మాస్, యాక్షన్, ఆధ్యాత్మిక అంశాలు కలగలిసిన కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, శివతాండవాన్ని తలపించే హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. థియేటర్ల వద్ద భారీ రష్, హౌస్‌ఫుల్ బోర్డులు, ఫ్యాన్స్ సంబరాలు అన్నీ కలిసి 'అఖండ 2' ఆగమనాన్ని గ్రాండ్‌గా మార్చేశాయి. పెద్ద సినిమాలు ప్రస్తుతం థియేటర్లలో లేకపోవడం కూడా ఈ సినిమాకు కలిసొచ్చిందనే అభిప్రాయం వినిపిస్తోంది.సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్ ప్రభావం కలెక్షన్లపై స్పష్టంగా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలోనూ షోస్ ఫుల్ అవుతున్నాయని సమాచారం. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రేడ్ అంచనాల ప్రకారం, బుక్ మై షోలో గంటకు సుమారు 10–15 వేల టికెట్లు బుక్ అవుతున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రపంచవ్యాప్తంగా 'అఖండ 2' తొలి రోజు గ్రాస్ కలెక్షన్స్ రూ.65 కోట్ల నుంచి రూ.80 కోట్ల వరకు ఉండొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రీమియర్స్ నుంచే ఈ స్థాయిలో బుకింగ్స్ రావడం బాలయ్య కెరీర్‌లో అరుదైన విషయమనే చెప్పాలి. మరోవైపు సాక్నిల్క్ వెబ్‌సైట్ ప్రచారం.. ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే తెలుగులో రూ.30.75 కోట్లు, కరా?టకలో రూ.3.77 కోట్లు, తమిళనాడులో రూ.1.13 కోట్లు, కేరళలో రూ.3లక్షలు, ఎన్నో ఆశలు పెట్టుకున్నరెస్టాఫ్ ఇండియాలో కేవలం రూ.5 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఓవరాల్‌గా చూసుకుంటే 'అఖండ 2' సినిమా ఫస్ట్ డే ఇండియాలో రూ.36.18 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఈ కలెక్షన్ల విషయమై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన ర్వావాల్సి ఉంది. 2021లో విడుదలైన 'అఖండ' కూడా కరోనా పరిస్థితుల్లోనే భారీ ఓపెనింగ్ సాధించింది. ఆ సినిమా అప్పట్లో తొలి రోజు సుమారు రూ.30 కోట్ల గ్రాస్ వసూలు చేసి సత్తా చాటింది. ఇప్పుడు సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2' మాత్రం ఆ మార్క్‌ను చాలా రెట్లు దాటే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులు సినిమాను విపరీతంగా ఆదరిస్తుండటంతో వీకెండ్ నాటికి కలెక్షన్స్ మరింత ఊపందుకుంటాయని అంచనా. ట్రేడ్ విశ్లేషకుల మాట ప్రకారం, ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే 'అఖండ 2' దాదాపు రూ.150 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే ఛాన్స్ ఉంది. బాలయ్య--బోయపాటి కాంబినేషన్‌కు ఉన్న నమ్మకం, అభిమానుల్లో ఉన్న ఉత్సాహం, సోషల్ మీడియాలో నడుస్తున్న పాజిటివ్ ప్రచారం ఇవన్నీ కలసి కలెక్షన్లను మరింత పెంచేలా కనిపిస్తున్నాయి. లాజిక్స్ కంటే ఎలివేషన్, మాస్ ఎమోషన్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన బోయపాటి టేకింగ్ బాలయ్య ఫ్యాన్స్‌ను ఫుల్‌గా అలరిస్తోంది.





## ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వెలువడవచ్చు.డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేశారు. శివాజీ రాజా, అనిత చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.


## స్టైలిష్ లుక్‌లో వెంకీ

టాలీవుడ్ సీనియర్ హీరో, విక్టరీ వెంకటేష్.. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో ఓ క్యామియో చేస్తున్న సంగతి తెలిసిందే. ఇవాళ వెంకటేష్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఓ చిన్న గ్లింప్స్ ద్వారా ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ వెంకీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ లుక్ లో వెంకీ చాలా స్టైలిష్ గా, రాయల్ గా కనిపిస్తున్నారు. హెలికాప్టర్ ముందు చుట్టూ బాడీ గార్డ్స్ తో వెంకీ చాలా హుందాగా కనిపిస్తున్నారు. వెంకటేష్ బర్త్ డే సందర్భంగా తన ఫ్రెండ్, టాలీవుడ్ సీనియర్ హీరో, మెగాస్టార్ చిరంజీవి కూడా ఆయనకు బర్త్ డే విషెస్ ను తెలుపుతూ పోస్ట్ చేశారు. నువ్వెక్కడున్నా నీ ప్రెజెన్స్ తో అక్కడ పాజిటివ్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తావు, నీతో కలిసి చేసిన మన శంకరవరప్రసాద్ గారు షూటింగ్ లో ప్రతీ క్షణాన్నీ జీవితాంతం గుర్తుంచుకుంటాను, నీకు ఈ ఇయర్ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా అని రాస్తూ సినిమాలో ఇద్దరూ కలిసి ఉన్న ఓ ఫోటోను షేర్ చేశారు చిరంజీవి.



## ఆ హీరోయిన్‌కు ఎప్పుడు కలిసొస్తుందో?

మనమెంత కష్టపడినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా దైవానుగ్రహం, కొద్దిపాటి అద ృష్టం కూడా ఉంటేనే జీవితంలో అన్నీ అనుకున్నట్టు జరుగుతాయి. ఆ అద ృష్టమే లేకపోతే ప్రతీదీ ఆఖరి వరకు వచ్చి రిజల్ట్ తేలే సమయానికి ఆగిపోతుంది. ఇప్పుడు సౌత్ హీరోయిన్ క ృతి శెట్టి పరిస్థితి కూడా అలానే ఉంది. ఉప్పెన అనే తెలుగు సినిమాతో క ృతి ఇండస్ట్రీకి పరిచయమైన సంగతి తెలిసిందే. మొదటి సినిమానే మంచి బ్లాక్ బస్టర్ గా నిలవడం, దానికి తోడు ఆ సినిమాలో తన నటనకు క ృతికి మంచి పేరు రావడంతో టాలీవుడ్ లోకి మరో స్టార్ హీరోయిన్ వచ్చేసిందని అంతా అనుకున్నారు. దానికి తగ్గట్టే ఉప్పెన తర్వాత క ృతికి అవకాశాలు కూడా క్యూ కట్టాయి. కానీ అవేవీ క ృతికి స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. మరీ ముఖ్యంగా క ృతి నుంచి తెలుగులో ఆఖరిగా వచ్చిన సినిమాలైతే దారుణమైన ఫలితాల్ని అందుకున్నాయి. ఉప్పెన తర్వాత క ృతి చేసిన బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ తప్ప మిగిలిన సినిమాలైన మనమే, కస్టడీ, ది వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి సినిమాలైతే అమ్మడికి నిరాశనే మిగిల్చాయి. దీంతో క్రమంగా క ృతికి తెలుగులో అవకాశాలు కూడా తగ్గాయి. ఇక చేసేదేమీ లేక కోలీవుడ్ లో లక్ ను టెస్ట్ చేసుకుందామని తమిళంకు వెళ్లి అక్కడ ప్రయత్నాలు చేసింది కానీ అది కూడా అమ్మడికి ఏ మాత్రం కలిసి రావడం లేదు. ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుని, సినిమాలను పూర్తి చేసి సినిమాల ప్రమోషన్స్ వరకు అయితే చేయగలిగింది కానీ అవి ఆఖరి నిమిషంలో రిలీజ్ వాయిదా పడటంతో మరోసారి క ృతికి నిరాశ తప్పడం లేదు. కార్తీతో చేసిన అన్నగారు వస్తారు మూవీపై ఎన్నో హోప్స్ పెట్టుకుని ఆ మూవీని ఎంతగానో ప్రమోట్ చేస్తే లాస్ట్ మినిట్ లో అది వాయిదా పడింది. డిసెంబర్ 12న రిలీజ్ కావాల్సిన సినిమా ఫిబ్రవరి అంటున్నారు కానీ అది కూడా కఛితంగా చెప్పలేని పరిస్థితి. ఇక డిసెంబర్ 18న రిలీజ్ కావాల్సిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా వాయిదా పడుతున్నట్టు వార్తలొచ్చాయి. డైరెక్టర్ విఘ్నేష్ శివన్, నిర్మాతకు వచ్చిన విభేదాలే దీనికి కారణమని టాక్. దీంతో ఈ సినిమా కూడా వాయిదా పడింది. ఇక మరో సినిమా జీనీ కూడా ఎప్పుడో మొదలైంది కానీ ఇంకా రిలీజవలేదు. దాని గురించి ఎలాంటి అప్డేట్ లేదు. తెలుగులో ఆఫర్లు రావడం లేదని కోలీవుడ్ కు వచ్చి ఎప్పుడెప్పుడు సక్సెస్ అందుకుందామా అని క ృతి చేస్తున్న ప్రయత్నాలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతున్నాయే తప్పించి అమ్మడిని సక్సెస్ కు చేరువ మాత్రం చేయలేకపోతున్నాయి. మరి క ృతిని తను కోరుకుంటున్న సక్సెస్ ఎప్పుడు వరిస్తుందో చూడాలి.



## ఆరు దేశాల్లో దురంధర్ బ్యాన్

రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిథ్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బ ృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి. అయితే ఇప్పుడు నిషేధం కూడా సినిమా కలెక్షన్లపై పెద్దగా ప్రభావం చూపదని తెలుస్తోంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**